

ఎంసీహెచ్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

ఎంసీహెచ్‌లో పండ్ల పంపిణీ

జగిత్యాల రూరల్, జూన్ 3: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను మూడోరోజూ జగిత్యాల బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, జడ్పీ చైర్మన్ దావ వసంత హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మాతాశిశు కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లు సంగెపు మహేశ్, మనోహర్‌రెడ్డి, మెట్‌పల్లి ఎంపీపీ మారు సాయిరెడ్డి, జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, కౌన్సిలర్లు వొద్ది శ్రీలత, పద్మావతి, బాలె లత, పంబాల రాము, కోరె గంగమల్లు, కూసరి అనిల్, నాయకులు అల్లాలా ఆనందరావు, ఒల్లం మల్లేశం, దోమల రాజ్‌కుమార్, బాల శంకర్, పాలపు రాజు, రాజేందర్, సుమన్ పాల్గొన్నారు.

ఎరువులు, విత్తన దుకాణాల్లో తనిఖీ

కథలాపూర్‌లో తనిఖీ చేస్తున్న అధికారులు

కథలాపూర్, జూన్ 3: మండలంలోని సిరికొండ, కథలాపూర్ గ్రామాల్లో ఎరువులు, విత్తనాల దుకాణాల్లో రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సోమవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. విత్తనాలు విక్రయిస్తే రైతులకు రశీదులు ఇవ్వాలని నిర్వాహకులకు సూచించారు. గడువు తీరిన విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఏవో యోగితా, ఆర్ఐలు రాహుల్, నగేశ్, ఏఈవో పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేతో మున్నూరు సంఘం నేతల భేటీ

రాజశేఖర్‌ను సన్మానిస్తున్న కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

జగిత్యాల రూరల్, జూన్ 3: మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన వొడ్నాల రాజశేఖర్, చిట్ల రమణ సోమవారం కరీంనగర్ ఎంపీ సంజయ్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. వారు సంఘం అభ్యున్నతికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాచకొండ శ్రీరాములు, లైశెట్టి వెంకన్న, బండారి విజయ్, కూసరి అనిల్, అత్తినేని నరేశ్, వొడ్నాల రమేశ్, అనంతుల మహేశ్, చల్ల హరిశంకర్, తీగల వెంకన్న, ముదం శ్రీనివాస్, చుక్క గంగారెడ్డి, జంగిలి కృష్ణ నందారెడ్డి, మల్లేశం, గంగాధర్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327729-All
CHANGE OF NAME
★ Pakala Sathaiah S/o Narsaiah H.No. 8-89, V/o Rechapally Sarangapur mandal Jagitial Dist. My spouse Name Venkata Lakshmi (Old Name) my spouse Name changed as Pakala Venkavva W/o Sathaiah.
NTK-311490
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఎన్నికల్లో పోలీస్ విధులు భేష్

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్
- జగిత్యాలలో పోలీసు అధికారులు, సిబ్బందితో ఆత్మీయ సమ్మేళనం

పోలీసు సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

జగిత్యాల కలెక్టరేట్, జూన్ 3: జిల్లాలో పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించడంతోనే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ప్రశంసించారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్స్‌లో ఎస్పీ సోమవారం పోలీసు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచి పోలింగ్ ముగిసే దాకా పోలీసులు క్రమశిక్షణతో పనిచేశారన్నారు. జిల్లాలో ఎక్కడికక్కడా చెక్‌పోస్టులు పెట్టి తనిఖీలు చేయడంతో మద్యం, నగదు అక్రమ రవాణాను అరికట్టగలిగామన్నారు. భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని నిర్దేశించారు. ఎన్నికల్లో మెరుగ్గా పని చేసి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు వినోద్‌కుమార్, భీమ్‌రావు, డీఎస్పీలు రవీంద్ర కుమార్, రఘుచందర్, ఉమామహేశ్వర్‌రావు, డీసీఆర్‌బీ,ఎస్‌బీ, సీసీఎస్, ఐటీ కోర్ శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, లక్ష్మీనారాయణ, రఫీక్‌ఖాన్, సీఐలు వేణుగోపాల్, రామ్‌నర్సింహారెడ్డి, రవి, సురేశ్, నవీన్, ఆర్ఐలు జానిమియా, రామకృష్ణ, వేణు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

- జగిత్యాల రూరల్ ఎంపీపీ మంగళారపు మహేశ్

మాట్లాడుతున్న ఎంపీపీ మహేశ్

జగిత్యాల రూరల్, జూన్ 3: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జగిత్యాల రూరల్ మండల ఎంపీపీ మంగళారపు మహేశ్ సూచించారు. సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బడిబాటను విజయవంతం చేయాలని, ఎస్సారెస్పీ కెనాల్స్ శుభ్రం చేయాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో శానిటేషన్ చేపట్టాలన్నారు. విద్యుత్ సిబ్బంది హరిత మొక్కలను ఇష్టమొచ్చినట్లు నరికివేయకుండా చూడాలని నిర్దేశించారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రమాదేవి, సూపరింటెండెంట్ గంగాధర్ ఉన్నారు.

7న సర్వసభ్య సమావేశం

పెగడపల్లి, జూన్ 3: పెగడపల్లి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ శోభ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్‌లో ఉదయం 11.30 గంటలకు నిర్వహించే మీటింగ్‌కు సభ్యులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

రవి భార్యాబిడ్డలకు డిపాజిట్ బాండ్లు అందజేస్తున్న మిత్ర బృందం

స్నేహితుడి కుటుంబానికి ఆపన్నహస్తం

వెల్గటూర్, జూన్ 3: ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి పదో తరగతి తోటి మిత్ర బృందం ఆపన్నహస్తం అందించింది. వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04దలో తమతో పదో తరగతి చదివిన వెల్గటూరుకు మూగల రవి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. మిత్ర బృందం రూ.60 వేలు జమ చేసి రవి ఇద్దరి బిడ్డల పేరిట పోస్టాఫీసులో చెరో రూ.30 వేలు డిపాజిట్ చేసి బాండ్ పేపర్లను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మున్ముందు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నీలం సంపత్, లక్ష్మణ్, సతీశ్, అప్పన్, వెంకటేశ్, తిరుపతి, అశోక్, శ్రీకాంత్, పుష్పలత, మల్లిక, నారాయణ, ప్రేమ్ సాగర్ తదితరులు ఉన్నారు.

ఓబులాపూర్‌లో సైక్లింగ్‌పై అవగాహన

అవగాహన కల్పిస్తున్న కిషన్

మల్లాపూర్, జూన్ 3: మండలంలోని ఓబులాపూర్‌లో వరల్డ్ సైక్లింగ్ డే సందర్భంగా ఖానాపూర్ పట్టణానికి చెందిన సైక్లింగ్ క్లబ్ ఫౌండర్ వాల్లోట్ కిషన్ ఆధ్వర్యంలో సోమవారం సైక్లింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజులు సైకిల్ తొక్కడం వల్ల బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ తదితర రుగ్మతలను తగ్గించుకోవచ్చని సూచించారు. అలాగే సైకిల్ ప్రయాణం పర్యావరణాన్ని కాపాడిన వారవుతామన్నారు. ఇక్కడ క్లబ్ కో-కన్వీనర్ వేణుగోపాల్ ఉన్నారు.

కేక్ కట్ చేసి..స్వీట్లు పంచిపెట్టి

మెట్‌పల్లి: రాములు చిత్రపటం వద్ద నివాళుర్పిస్తున్న నేతలు

మెట్‌పల్లి/మల్లాపూర్ జూన్3:మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన నివాసం వద్ద అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారావు, జెట్టిలింగం, అల్లూరి మహేందర్‌రెడ్డి, మార్గం గంగాధర్, షేక్ మహ్మద్, యామ రాజయ్య, హన్మండ్లు యాదవ్, సురభి అశోక్, తిప్పిరెడ్డి అంజిరెడ్డి ఉన్నారు.లమల్లాపూర్ కాంగ్రెస్ ఆఫీసులో కేక్ చేసి కార్యకర్తలు, గామస్తులకు మిఠాయిలను పంచిపెట్టారు. ఇక్కడ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, హన్మండ్లు, రాజారెడ్డి, ఆనంద్‌గౌడ్, రాకేష్, శశి, భూమయ్య, రమేశ్, రాజం ఉన్నారు.

అంజన్న సన్నిధిలో కాంగ్రెస్ నేత వీహెచ్

పూజలు చేస్తున్న వీహెచ్ హనుమంతారావు

మల్యాల, జూన్ 3: కొండగట్టు అంజన్న సన్నిధిని కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ వీ హనుమంతారావు సోమవారం దర్శించుకున్నారు. అర్చకులు ఆయనచే ప్రత్యేక పూజలు చేయించారు. వెంట నాయకులు ఆనందరెడ్డి, ఆదిరెడ్డి, రాంలింగారెడ్డి, సతీశ్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నక్క అనిల్, శ్రీనివాస్ ఉన్నారు.

నృసింహస్వామి ఆలయంలో విప్ పూజలు

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న విప్

ధర్మపురి,జూన్3: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామిని సోమవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణరావు కుటుంసమేతంగా దర్శించుకొని పూజలు చేశారు. వీరికి ప్రధాన, అనుబంధ ఆలయాల్లో పండితులు మంత్రోచ్చారణలమధ్య పూజలు చేయించి ఆశీర్వచనం అందించారు. అనంతరం స్వామివారి చిత్రపటం, ప్రసాదం, శేష వస్త్రం అందజేసి ఘనంగా సన్మానించారు.

ఎన్సీపీ శిక్షణ విద్యార్థులకు అభినందన

ఎన్సీపీ విద్యార్థులతో పాఠశాల నిర్వాహకులు

కోరుట్ల, జూన్ 3: పట్టణంలోని లిటిల్ జీనియస్, గౌతమ్ పాఠశాలకు చెందిన ఎన్సీపీ శిక్షణ విద్యార్థులను పాఠశాల నిర్వాహకులు సోమవారం అభినందించారు. కరీంనగర్‌లోని పారామిత హెరిటేజ్ పాఠశాలలో కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్‌లో మ్యాప్ రీడింగ్, వెపన్ ట్రైనింగ్, యోగా, పెరేడ్, ఫిజికల్ ట్రైనింగ్ వంటి అంశాలపై శిక్షణ పొందినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఇక్కడ ఆయా పాఠశాల నిర్వాహకులు కిజర్, గఫార్, బండి మహదేవ్ తదితరులున్నారు.

కరాటేలో కోరుట్ల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల: ప్రతిభ చూపిన విద్యార్థులతో నిర్వాహకులు

కోరుట్ల, జూన్ 3: పట్టణానికి చెందిన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే విద్యార్థులు కరాటే పోటీల్లో ప్రతిభ చూపి బ్లాక్ బెల్ట్‌లను కైవసం చేసుకున్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో కటాస్, కుమిటే, బుంకాయి విభాగాల్లో ఆరుగురు విద్యార్థులు బ్లాక్ బెల్ట్ గ్రేడ్‌ను అందుకున్నట్లు కోచ్ రమేశ్ తెలిపారు. విద్యార్థులకు తెలంగాణ కరాటే ఛీఫ్ వసంత్‌కుమార్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్‌లు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

పెగడపల్లి యువకుడికి బ్లాక్‌బెల్ట్

పెగడపల్లి, జూన్ 3: పెగడపల్లికి చెందిన క్యాస రాజశేఖర్ కరాటేలో బ్లాక్ బెల్ట్ రెండో డిగ్రీ సాధించాడు. కరీంనగర్‌లోని ఇంగ్లిష్ యూనియన్ పాఠశాలలో ఆదివారం రాత్రి ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీ పరీక్షల్లో రాజశేఖర్ ఈ ఘనత సాధించాడని ఒకినోవా సంస్థల చీఫ్ ఎక్జామినర్ కే. వసంత్‌కుమార్ పేర్కొన్నారు. ఆయనను సోమవారం పెగడపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ జాడి రామకృష్ణ అభినందించారు. కార్యక్రమంలో సీఏ ఎన్ రెడ్డి మహేశ్‌రెడ్డి ఉన్నారు.

రాజశేఖర్‌ను అభినందిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

కోరుట్లలో కత్తిపోట్ల కలకలం..

- ఇద్దరికి తీవ్రగాయాలు..దవాఖానకు తరలింపు

కోరుట్ల, జూన్ 3: పట్టణంలోని హాజీపురా కాలనీలో సోమవారం ఇరుగు పొరుగు కుటుంబాల మధ్య జరిగిన గొడవ కత్తిపోట్లకు దారి తీసింది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..హాజీపురా కాలనీలో ఓ అద్దె ఇంటిలో షేక్ షఫీ, అజార్‌పాషాకు చెందిన రెండు కుటుంబాలు ఇరుగు పొరుగు గదుల్లో నివాసం ఉంటున్నారు. రెండు కుటుంబాలకు ఒకే బాతు రూమ్ ఉండడంతో వినియోగించుకొనే విషయంలో గొడవ చోటు చేసుకుంది. పిల్లలు బాత్‌రూమ్‌కు వెళ్లా శుభ్రం చేయడం లేదని షేక్ షఫీ, షఫీ మామ సయ్యద్ మోయినోద్దీన్, అజార్‌పాషా మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో ఆవేశానికి లోనైనా అజార్ పాషా, సయ్యద్ మోయినోద్దీన్‌తో పాటూ మనమరాలు సనాపై కత్తితో దాడి చేశాడు. అదే సమయంలో అటుగా వెళ్తున్న గోదావరి అనే వృద్ధురాలిని గాయపర్చాడు. తీవ్రంగా గాయపడ్డ సయ్యద్ మోయినోద్దీన్, సనాలను కోరుట్ల పీహెచ్‌సీలో వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం జగిత్యాల దవాఖానకు తరలించారు. ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

అప్పుల భారంతో ఒకరి బలవన్మరణం

వెల్గటూర్, జూన్ 3: ఎండపల్లి మండలంలోని పడకల్‌కు చెందిన వడ్కపురం శ్రీనివాస్ (40) అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్నేండ్లుగా ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసిన శ్రీనివాస్ మూడేండ్ల క్రితం ఫైనాన్స్‌లో లోన్ తీసుకొని ట్రాక్టర్ కొనుగోలు చేశాడు. అయితే ట్రాక్టర్ సరిగ్గా నడవకపోవడంతో అప్పులు పెరిగిపోయాయి. ఈ విషయమై వారం కిందట భార్య శ్యామల భర్త శ్రీనివాస్‌తో గొడవపెట్టుకొని పుట్టింటకి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపం చెందిన శ్రీనివాస్ శనివారం ఇంటినుంచి వెళ్లిపోయాడు పంట పొలాల మధ్య చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చుట్టు పక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే మృతదేహం కుళ్లిపోవడంతో అక్కడికే వైద్యులను రప్పించి పంచనామా చేశారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ ఉమాసాగర్ తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు, కొడుకు ఉన్నారు.

విద్యుదాఘాతంతో బర్రె దుర్మరణం

బర్ర కళేబరం వద్ద బాధితుడు స్వామి

మేడిపల్లి, జూన్ 3: భీమారం మండలం గోవిందారం గ్రామానికి చెందిన నిరుపేద రైతు గొంటి స్వామి, స్వరూపకు చెందిన బర్రె మేసుకుంటూ వెళ్లి గ్రామ శివారులోని సింగిల్‌ఫైజ్ ట్రాన్స్‌ఫారం వద్దకు వెళ్లింది. ప్రమాదవశాత్తు సింగిల్‌ఫేజ్ వద్ద గల కరెంట్ వైర్‌కు బర్రె తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న రైతు ప్రమాదస్థలం వద్దకు చేరుకొని మృతి చెందిన బర్రెను చూసి రోదించారు. విషయాన్ని ట్రాన్స్‌కో, వెటర్నరీ అధికారులకు తెలిపారు. ఘటనాస్థలాన్ని మాజీ సర్పంచ్ కరండ్ల మధుకర్, నాయకులు వనపర్తి దశరథం, రాగేటి గంగాధర్, పుల్లూరి దేవయ్య సందర్శించారు.

సీఈఐఆర్ ద్వారా సెల్‌ఫోన్ అప్పగింత

మెట్‌పల్లి,జూన్3 :సీఈఐఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను వారం వ్యవధిలో పోలీసులు పట్టుకున్నారు. ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేటకు చెందిన ఆవుల శ్రీకాంత్‌కు చెందిన సెల్ ఫోన్ మెట్‌పల్లి పాత బస్టాండ్ ప్రాంతంలో వారం కిందట పోయింది. అతడి ఫిర్యాదు మేరకు పోలీసులు సీఈఐఆర్ యాప్ ద్వారా పట్టుకుని సోమవారం శ్రీకాంత్‌కు ఎస్ఐ చిరంజీవి అందజేశారు. ఇక్కడ పోలీసు సిబ్బంది ఉన్నారు.

శ్రీకాంత్‌కు ఫోన్ అందజేస్తున్న ఎస్ఐ

'జ్ఞానోదయ'లో జాబ్ మేళా

మెట్‌పల్లి,జూన్3: స్థానిక జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కాలేజీలో సోమవారం టాటా స్ట్రైవ్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ రంగాలకు చెందిన అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. 28 మంది మేళాకు హాజరుకాగా 12 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోష్, వైస్‌ప్రిన్సిపాల్ రాజు తదితరులు ఉన్నారు.

సిరికొండలో బడిబాట ర్యాలీ

కథలాపూర్, జూన్ 3 : మండలంలోని సిరికొండ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సోమవారం బడిబాట ర్యాలీ తీశారు. స్కూల్‌లోని సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. పిల్లలను సర్కారు బడిలోనే చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాపు రైతు సేవా సంఘం నూతన కార్యవర్గం

రాయికల్, జూన్ 3: మండలంలోని కిష్టంపేటలో సోమవారం కాపు రైతు సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కచ్చకాయల గంగన్న, ఉపాధ్యక్షులుగా జువ్వాజి మల్లయ్య, కోశాధికారిగా తంగెళ్ల రమేశ్, రైటర్‌గా నల్లాల మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా కచ్చకాయల రమేశ్‌ను ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాత కార్యవర్గ సభ్యులకు వీడ్కోలు పలికి ఘనంగా సత్కరించారు.

కురుమ సంఘం ..

మల్యాల, జూన్ 3: తాటిపల్లి కురుమ సంఘం సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దూడ ఓదెలు, ప్రధాన కార్యదర్శిగా ఎనుగుల రాజు, ఉపాధ్యక్షుడిగా తొంట రాజయ్య, సహాయ కార్యదర్శిగా ఏనుగుల మల్లేశం, కోశాధికారిగా కోరె వెంకటేశ్, సభ్యులుగా రాజమల్లు, గంగయ్య, సత్తయ్య, పెద్ద మల్లయ్య, సంఘ సలహాదారులుగా ఎనుగుల పెద్ద రాజమల్లయ్య, తొంట బక్కయ్యను ఎన్నుకున్నారు.

పెద్ద జయంత్యుత్సవాల ఆదాయం రూ.1.51 కోట్లు

మల్యాల, జూన్ 3: కొండగట్టు దేవస్థానంలో మే 30 నుంచి జూన్ 1వ తేదీ వరకు జరిగిన హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాలకు రూ. 1.51 కోట్ల ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు. కేశఖండనం టికెట్ల ద్వారా రూ. 9,76,150, విరమణ టికెట్ల ద్వారా రూ. 31,09,700, ప్రత్యేక దర్శన టికెట్ల విక్రయం ద్వారా రూ. 21,77,500, లడ్డూ ప్రసాదాలకు రూ. 76,42,000, పులిహోర ప్రసాదం ద్వారా రూ.12,33,140 మొత్తం గా రూ. 1,51,38,490 వివిధ టికెట్ల విక్రయాల ద్వారా వచ్చినట్లు తెలిపారు. గతేడాదితో పోలిస్తే రూ. 20,64,965 అధికంగా సమకూరిందని వెల్లడించారు.

నేటి నుంచి ప్రాక్టికల్ సప్లిమెంటరీ పరీక్షలు

జగిత్యాల టౌన్, జూన్ 3: జిల్లాలో గత మార్చి ప్రాక్టికల్ పరీక్షలు హాజరుకాని విద్యార్థులకు మంగళవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరుగుతాయని ఇంటర్ పరీక్షల కన్వీనర్ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 గంటలకు, మధ్యాహ్నం 01.30 గంటలకు హాజరుకావాలని వెల్లడించారు.

30 వరకు పోలీస్ యాక్ట్

జగిత్యాల కలెక్టరేట్, జూన్ 3: శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లాలో జూన్ 30 వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల అనుమతిలేనిదే ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలకు ఉపక్రమిస్తామని హెచ్చరించారు.

జాప్యంపై ఫిర్యాదు

మల్లాపూర్, జూన్ 3: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడిలో భాగంగా ఆర్‌అండ్‌బీ శాఖ నిధులు రూ. 30 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రెండేండ్లయినా పనులు పూర్తి కాకపోవడంతో ఈ సీజన్‌లో విద్యార్థులకు ఇబ్బందులు తప్పవని, వెంటనే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ యాస్మిన్‌భాషకు మాజీ ఎంపీటీసీ మొరపు గంగారాజం సోమవారం ఫిర్యాదు చేశారు.

ఒకరిపై వరకట్నం కేసు

కథలాపూర్, జూన్ 3 : మండలంలోని చింతకుంటకు చెందిన దండవేని అశోక్‌పై అదనపు వరకట్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ సోమవారం తెలిపారు. అశోక్, హిమజ కు తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కొడుకులు. ఇటీవల అదనంగా రూ. 2 లక్షలు కట్నం తేవాలని హిమజను ఆమె భర్త అశోక్ వేధిస్తున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ పేర్కొన్నారు.

రిపోర్టర్‌పై కేసు

మెట్‌పల్లి,జూన్3: పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ఎండీ శాఖీర్ సిద్ధిఖిని బ్లాక్‌మెయిల్ చేస్తున్న యూ ట్యూబ్ న్యూస్ చానల్ రిపోర్టర్ గట్టిపెల్లి రాజశేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ చిరంజీవి సోమవారం తెలిపారు. సిద్ధిఖిపై తప్పుడు వార్తను ప్రసారం చేసి పరువుకు భంగం కలిగించడంతో పాటు, ఈ నెల 1న నీ మీద పోలీస్‌స్టేషన్‌లో వచ్చిన ఫిర్యాదును కూడా ప్రసారం చేస్తానని, లేదంటే తనకు రూ. 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు రాజశేఖర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.

సమస్యలు పరిష్కరించాలి

సారంగాపూర్, జూన్ 3: మండలకేంద్రంలో నాలుగు రోజులుగా తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని, వీధి దీపాలను అమర్చాలని తహసీల్దార్, మండల ప్రత్యేకాధికారి రమేశ్‌కు సోషల్ మీడియా ద్వారా గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. స్పందించిన తహసీల్దార్ పరిష్కరించాలని కార్యదర్శి ప్రేమలతను ఆదేశించారు.